

# నవభూమి

జిల్లా అనుబంధం

06 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

❑ అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి





**హైదరాబాద్ ఫిబ్రవరి 5 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** మహిళల అండర్ -19 ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచి టీమ్ ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించిన గొంగడి త్రిష కి ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోటి రూపాయలు నజరానా ప్రకటించారు. మలేషియాలో జరిగిన మహిళ అండర్ -19 ప్రపంచ కప్‌లో అద్భుతంగా రాణించిన త్రిషను ముఖ్యమంత్రి అభినందించారు. కుటుంబ సభ్యులతో కలిసి గొంగడి త్రిష జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో భారతదేశం తరపున మరింతగా రాణించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన త్రిష కలిసిన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, భద్రాచలం, ఇల్లెందు, పినపాక ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి తో పాటు ఇతర ప్రముఖులు ఉన్నారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలి

❑ వైద్య శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశం

❑ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**పాల్వంచ ఫిబ్రవరి 5 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్య శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి లోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్‌పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డు, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఇన్‌పేషెంట్‌లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.





ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. కుక్కకాటుకు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన, బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎవరెంతమంది ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ తో పాటు పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ సరళ, సిబ్బంది పాల్గొన్నారు



# ప్రణాళికతో చదివి విజయం సాధించాలి

❑ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

❑ ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ పెట్టి బయటి ఫుడ్ తీసుకోవడం మానివేయాలి

❑ జీవితంలో సులభంగా ఏది రాదు,వచ్చినా మన దగ్గర ఉండదు

❑ ఎన్ఎస్‌పి. క్యాంప్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 05:** జీవితంలో విద్యార్థులు ప్రణాళికతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యం సాధించడంలో విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎన్.ఎస్.పి. క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వేగంగా నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయనే భయం చాలా మంచిదని, భయం అనేది సర్వ సాధారణ మని, ప్రతి మనిషికి భయం ఉంటుందని, సమయంతో భయాన్ని ఎలా మేనేజ్ చేయాలో నేర్చుకోవాలని అన్నారు. అలాగే పరీక్షల గురించి భయం తగ్గాలంటే ముందు నుంచే ప్రణాళికతో చదవాలని అన్నారు. మనకు జీవితంలో ఏది సులభం కాదని, శ్రమ లేకుండా వస్తే మనకు విలువ ఉండదని అన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు క్రమ పద్ధతిలో కష్టపడాలనీ, ఈ రోజు పని రేపటికి వాయిదా వేయవద్దని, పనులు వాయిదా అలవాటు పడితే లక్ష్యాలను చేరుకోలేమని, జీవితంలో సరైన సమయంలో లక్ష్యం దిశగా పని చేయకపోతే గొప్ప భవిష్యత్తు కోల్పోతామని అన్నారు. రాబోయే నెల రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్, చిప్స్ తిన వద్దని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. మనం ఎంత పరీక్షకు సిద్ధమైన ఆరోగ్యంగా లేకుంటే ఆశించిన ఫలితాలు సాధించలేమని ఆరోగ్యాన్ని చూసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ తెలిపారు. మన లక్ష్యాలను ఎలా సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని, లేని వాటి గురించి ఆలోచిస్తూ కూర్చుంటే వైఫల్యాలే వస్తాయని, మన వైఫల్యాలకు ఇతరులను ఎప్పుడూ దూషించవద్దని, ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, పరీక్షలలో మనం ఎలా రాస్తామనే అంశం మాత్రమే మనపై ఆధారపడి ఉంటుందని, మన పనిని మనం జాగ్రత్తగా, సరిగ్గా చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమపై నమ్మకం పెట్టుకోవాలని, ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని, మన స్నేహితులు ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారో అందులో వారికి అవసరమైన శిక్షణ అందించాలని, మనతో పాటు మన స్నేహితులు కూడా బాగా పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో పరీక్షలు రాయాలని, జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చిన సాధించాలని, గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు మోటివేషన్ స్పీకర్ నాగేశ్వర్ రావు పిల్లలకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతిని జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చొని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు జీవితాంతం గుర్తుండేలా మంచి బహుమతిని అందించాలని, జీవితం అందమైనదని, ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని, కోపం, సోమరితనం వీడి ఎప్పటి పనులు అప్పుడు చేసే విధంగా అలవాటు చేసుకోవాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, నెల రోజులపాటు పూర్తిగా ముట్టుకోవద్దని, మనం చేయగలమనే కాన్ఫిడెన్స్‌ను పెంచుకోవాలని, మనం అనుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు ఫిబ్రవరి 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి 05:** ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 15 లోగా అందజేయాలని రవి బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# త్రిషకు ప్రభుత్వ సహాయం పట్ల హర్షం

### తోటమల్ల బాలయోగి నెహ్రూ కప్ వ్యవస్థాపకులు



**భద్రాచలం జనవరి 5 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ కప్ అండర్ -19 మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను కైవసం చేసుకోవడంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి రూ. 1 కోటి ఆర్థిక సహకారం ప్రకటించటం పట్ల నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని భద్రాచలంకు చెందిన యువతి గొంగడి త్రిష నిరూపించిందని, అలాగే తమ బిడ్డలను లక్ష్యాల వైపు నడిపించాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎలా ఉండాలో.త్రిష తండ్రి రామిరెడ్డి కుటుంబం కళ్లకు కట్టినట్లు చూపించిందని నేటి యువతకు త్రిష మార్గదర్శకమని తెలిపారు. భవిష్యత్తులో త్రిష మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలంలో త్వరలో త్రిష అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు

# అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ

### నేడు కొత్త లింగాలలో సంబురాలు

### కామేపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య



**కామేపల్లి,నవభూమి ,ఫిబ్రవరి 5 :** ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం కల్పించటం హర్షనీయమని బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య బుధవారం అన్నారు. తెలంగాణ కులగనన దేశానికే దిక్సూచి అన్నారు.ఈ సర్వే తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం సామాజిక విప్లవం సాధించారని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం టికెట్లు కేటాయించడం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి సాక్షాత్ అసెంబ్లీలో ప్రకటించటం గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ కులగణన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంను స్వాగతిస్తూ ఆనందోత్సవంతో బీసీ సెల్, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొత్త లింగాల క్రాస్ రోడ్డు లోని దివంగత మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి విగ్రహం వద్ద సంబురాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీలు, బీసీ సెల్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా చల్ల మల్లయ్య పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ ను అసెంబ్లీ ఏకగ్రీవం గా ఆమోదించటం ఆనందదాయకం అన్నారు.

# విద్యా రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్న ప్రభుత్వాలు

- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ
- భద్రాచలంలో విద్యార్థుల భారీ ర్యాలీ






**భద్రాచలం జనవరి 5 నవభూమి ప్రతినిధి:** దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్య రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నదని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు తెలిపారు. బుధవారం భద్రాచలం పట్టణంలో పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సందర్భంగా భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు, కుల,మత గణన లాంటి రాజకీయాలకు ఇస్తున్న విలువ ప్రభుత్వ విద్యా రంగ బలోపేతానికి ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక ఆర్థికపరమైన అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పేద విద్యార్థుల భవిష్యత్, జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలకు విరుద్ధంగా, వివిధ రాష్ట్రాల పరిధిలో కొనసాగుతున్న విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తినీ దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నదని తెలిపారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధులు లేక, నాణ్యమైన పరిశోధనలు జరుగక, పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు లేక విద్యా వ్యవస్థ కుంకుపడుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి, విద్య వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కేంద్ర బడ్జెట్లో 10 ,రాష్ట్ర బడ్జెట్లో 30 నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ ,ప్రొఫెసర్ పోస్టులన్నింటిని శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ ర్యాలీ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శించిన డప్పు డాన్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాంపాటీ పృధ్వి, బి .భాస్కర్, నరేందర్, ఎస్.అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి, అఖిల్, ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, మహేందర్, వినోద్ సంధ్య, గణేష్, కావ్య, రమేష్, సీతారాం, రాకేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 చెల్లించాలి

- కాంట్రాక్టర్లకు సమచితమైన రేట్లుకు టెండర్లను కేటాయించాలి
- సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి
- సిపిఐ (యంఎల్ ) న్యూడెమోక్రసీ



**గుండాల ఫిబ్రవరి 5 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టులను ఆహ్వానించి టెండర్లు వేసి ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. 50 ఆకుల కూడిన కట్టకు రూ.6 ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న బోనస్ ను ఆకు సేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తూనికాకు కూలీలకు రావలసిన బోనస్ డబ్బులు చెల్లింపులలో అవకతవకలు అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చినాయి, వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. తూనికాకు రేటును ప్రభుత్వం పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ ను పూర్తి చేయడంతో పాటు కూలీలకు ప్రభుత్వానికి కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం ఉన్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించు అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కలిపిన వారికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము, తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసులు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణ పై ఆధారపడి జీవిస్తున్నారు, ప్రధానంగా వ్యవసాయం తరువాత రెండో ఆదాయం తునికాకు సేకరణ, తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు ఉన్నాయి, ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో కోతుకు సంబంధించిన అన్ని పనులకు కూలి రేట్లు ఉల్టా పల్ట రేట్లు కళ్ళేదారులు గిర్ధవార్లు జీతాలు లోడింగ్,అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు మహిళలు, పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. శ్రమకు తగ్గట్టుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి. అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ గుండాల, ఆళ్లపల్లి మండలాల డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు స్వయం రక్షణపై దృష్టి సారించాలి



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 5 :** విద్యార్థులంతా చదువుతో పాటు స్వయం రక్షణ పై దృష్టి సారించాలని బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సోనీ ఫ్రేమ్ లీనా అన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు నేటి సమాజంలో చిన్న పిల్లలపై పెరుగుతున్న లైంగిక దాడులు అత్యాచారాలు నిర్మూలనపై బుధవారం ఉషోదయ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న బాలురు బాలికలంతా చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ముఖ్యంగా బాలికలు ఎలాంటి అఘాయిత్యాలు బారిన పడకుండా తమని తమను ఎలా కాపాడుకోవాలో వివరించారు. ఎదుటి వారి దుర్బుద్ధిని అంచనా వేసి ప్రమాదం నుండి ఎలా తప్పించుకోవాలని విషయాన్ని క్షుణ్ణంగా వివరించారు. చదువుతోపాటు స్వయం రక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. నేటి సమాజంలో తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులంతా ఈ టెక్నాలజీ ప్రపంచంలో స్మార్ట్ ఫోన్లు అలవాటు పడి అశ్లీల దృశ్యాలకు ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయలతో పాటు ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వారి భవిష్యత్తును తీర్చిదికోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కాడ్ అండ్ గైడ్ విద్యార్థులను అభినందించిన

### ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి. డేవిడ్ రాజ్



**భద్రాచలం జనవరి 5 నవభూమి ప్రతినిధి:** తమిళనాడు రాష్ట్రం తిరుచ్చి లో జరిగిన డైమండ్ సిల్వర్ జూబ్లీ జంబూరి కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు స్కాట్ అండ్ గైడ్ నిర్వహణకు పాల్గొనడం సంతోషకరమని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్రాజు అన్నారు. బుధవారం నాడు ఐటీడిఏ కార్యాలయం ఆవరణలో డైమండ్ సిల్వర్ జూబ్లీ జాంబూరి ఉత్సవాలు ముగించుకొని వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందిస్తూ, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాల అంకంపాలెం, రేగుబల్లి, భద్రాచలంలో చదువుకుంటూ స్కాట్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు క్రమశిక్షణతో నేర్చుకొని సభలు ఇతర సమావేశాలలో బాధ్యతగా విధులు నిర్వహించడం వలన మంచి గుర్తింపు వస్తుందని, ఆ గుర్తింపు తోటే మన సేవలను ఇతర రాష్ట్రాలు ఉపయోగించుకోవడానికి ఆహ్వానం పలుకుతున్నారని, ఈ విధంగా వేరే రాష్ట్రాలలో మన సేవలను నిర్వహించడం వలన మన జిల్లాకు మంచి పేరు వస్తుందని ఆయన తెలుపుతూ మరి ఒకసారి అందరికీ అభినందనలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు స్కాట్ అండ్ గైడ్స్ ఇంచార్జ్ నరేందర్ లక్ష్మి చెన్నయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని సవరించాలనే

# ఏపి శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు

■ తీవ్రంగా ఖండించిన ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం నేత ముక్తి సత్యం



**గుండాల ఫిబ్రవరి 5 నవభూమి:** ఆదివాసి చట్టాల పైన 1/70 యాక్ట్ చట్టాల పైన ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రజాస్వామిక వ్యాఖ్యలను తిప్పి కొట్టాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ (గుండాల మాజీ ఎంపీపీ) ముక్తి సత్యం పిలుపునిచ్చారు. దేశంలో బ్రిటీష్ కాలం నుండి ఆదివాసీలు సాగించిన పోరాటాలు, ఆందోళనల ఫలితంగా భారత రాజ్యాంగంలో ఆదివాసుల హక్కులను గుర్తిస్తూ 5,6 షెడ్యూల్లను పొందుపరిచారు. తర్వాత సాగిన కాలంలో అనేక పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా 1/70 ల్యాండ్ రెగ్యులేటింగ్ చట్టం, పెసా చట్టం వంటి చట్టాలు చేయబడ్డాయి.ఆదివాసీలకు అడవిపై హక్కులు, భూముల పరిరక్షణ, గ్రామ స్వయం పరిపాలన వంటి అంశాల ద్వారా ఆదివాసీలకు ప్రత్యేక రక్షణలు కల్పించబడ్డాయి. కానీ ఆచరణలో అధికారాలు చేపట్టిన అన్ని పాలకవర్గ పార్టీలు వీటిని రద్దుచేయడానికి నిత్యం కుట్రలు సాగిస్తూనే వున్నాయి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ కుట్రలు మరింత పెరిగి అడవి నుండి ఆదివాసీలను గెంటివేసి అడవిలోని విలువైన ఖనిజ సంపదను బడా కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టడానికి నిత్యం కుట్రలు సాగిస్తూనే వుంది. దీనిలో భాగంగా అటవీ సంరక్షణ నియమాల సవరణ చట్టాన్ని తెచ్చింది. బిజెపితో కలిసి నేడు కూటమి పేరుతో పాలన సాగిస్తున్న రాష్ట్రంలోని టిడిపి-జనసేన ప్రభుత్వం మోడీ అడుగుజాడలలోనే నడవడానికి సిద్ధపడి ఆదివాసీల హక్కులను హరించడానికి పూనుకుంది. గతంలో అనేకసార్లు రాష్ట్రంలో అధికారం చెలాయించిన చంద్రబాబు ప్రభుత్వం 1/70 చట్టాన్ని సవరించి ఏజెన్సీలోని విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టడానికి అనేక ప్రయత్నాలు చేసి, ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలు, విప్లవ, వామపక్ష పార్టీల ఆందోళనల వల్ల వెనక్కి తగ్గింది. కానీ టిడిపి సీనియర్ నాయకుడిగా వుండి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా వున్న చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇటీవల విశాఖలోని నోవాటెల్ హెరీటల్లో జరిగిన టూరిజం పారిశ్రామికవేత్తల సమావేశంలో మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధిచేయటానికి 1/70 చట్టం ఆటంకంగా వుందని, దాన్ని సవరణ చేయాల్సిన అవసరం వుందని ప్రకటించాడు. ఈ ప్రకటన ద్వారా స్పీకర్ తన పరిధిని మరిచిపోయి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ, తన ఆదివాసీ వ్యతిరేక, కార్పొరేట్ శక్తుల అనుకూల స్వభావాన్ని వెల్లడించుకున్నాడు. ఇది కేవలం అయ్యన్న పాత్రుడి ప్రకటన మాత్రమే కాదు. రాష్ట్రంలోని టిడిపి- జనసేన- బిజెపి కూటమి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రను వెల్లడి చేస్తున్నది. స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగాను, 1/70 చట్టంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టపరచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరుగుతున్న ఏపి రాష్ట్ర వ్యాపిత ఏజెన్సీ బంద్ ను జయప్రదం చేయాలని ఆదివాసీలను, ప్రజలను కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ,మంగయ్య, రాజయ్య పాల్గొన్నారు

# పేదరికమే పుట్టిల్లు ఆ వర్గాల కోసమే నందు పోరాటం

■ వారి హక్కులే తన హక్కులు

■ ఎన్టీఆర్ నగరవాసుల కోసం సింగరేణితో ఢీ


■ బానోతు నందు నాయక్ ప్రయాణంలో కొన్ని మైలురాళ్లు



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 5 :** పేదరికంలో పుట్టి... పేదరికంలోనే పెరుగుతూ నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం వారందరినీ సమీకృతులను చేస్తూ బానోతు నందు నాయక్ ఒంటరి పోరాటం కొనసాగిస్తున్నారు. 1995లో బంజారా సంఘం ఏర్పాటు చేశారు. నియోజకవర్గం స్థాయిలో సమస్యల పరిష్కారం కోసం యువతను చైతన్యం చేశారు. రాజకీయ జీవితం ప్రారంభించినప్పుడు తుమ్మల నాగేశ్వరావు కు అనుచరుడుగా ఉన్నానన్నారు. అనంతర కాలంలో గారపాటి రేణుక చౌదరి, జలగం వెంకట్రావు, సండ్ర వెంకట వీరయ్య, మట్టాట రాగమయి దయానంద్, రామ సహాయం రఘురామరెడ్డి లకు అంశాల ప్రాతిపదికన వారి విజయం కోసం కృషి చేశానన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ రాజకీయ ప్రేరణ ఇచ్చారన్నారు. సింగరేణి పై ప్రజల కోసం జరిపిన న్యాయపోరాటంలో సుప్రీంకోర్టు మెట్లు ఎక్కి విజయం సాధించానన్నారు. ఈ విషయంలో బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి సహకారం తీసుకున్నానన్నారు. కుటుంబ పోషణ కోసం ఆటో డ్రైవర్ గా పని చేస్తూనే సామాజిక కార్యకర్తగా అందరికీ అందుబాటులో ఉంటున్నారు. మరోవైపు బంజారా కుల సంఘాలు నాయకుడిగా సమాచార యాక్టివిస్టుగా పనిచేస్తూ ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రత్యక్షమవు తుంటారు. లంబాడి హక్కుల పోరాట సమితిని కూడా బలోపేతం చేస్తున్నారు., ట్రాలీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారు. త్వరలో ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటానని మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తానన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం తనను నమ్మిన వారి కోసం ప్రత్యక్ష రాజకీయాలు తప్పవన్నారు. బెల్ట్ షాపుల నిర్వహణలో కొందరికి తీరని అన్యాయం జరిగిందన్నారు. బజ్జీలు లక్ష్మణరావు ఆ కోవలో ఉన్నారన్నారు. ఎ న్యాయం కోసం సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నానన్నారు. సింగరేణిపై పోరాటం చేసి గెలిచి ప్రజలకి న్యాయం నేను చేస్తుండగా రాజకీయ నాయకులు కొందరు మేమే చేస్తున్నామని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా, వింతగా ఉందన్నారు. ఏ పార్టీ నాయకులైనా ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మటం లేదన్నారు. సుప్రీంకోర్టులో కేసు గెలిచిన వివరాలు అధికారులతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలు తన దగ్గర భద్రంగా ఉన్నాయన్నారు. , సత్తుపల్లి పట్టణ ప్రజలకు బాధితులకు ఈ వాస్తవాలు తెలుసన్నారు. అసలు విషయాలు వక్రీకరించే వారికి ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో 23 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉంటారన్నారు. ఎన్టీఆర్ నగర్, వెంగళరావు నగర్ ల లో సింగరేణి బ్లాస్టింగ్ వల్ల శిథిలమైన గృహాల అంశాన్ని ఉన్న స్థాయిలోకి తీసుకొచ్చి పోరాటం చేసి న్యాయం చేశానన్నారు. బానోతు నంద్ను నాయక్ ప్రస్తుతం సింగరేణి ప్రభావిత ప్రాంతాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, లంబాడ హక్కుల పోరాట సమితిలో జిల్లా నాయకునిగా, రైట్ ఇన్ఫర్మేషన్ యాక్టివిటీగా సేవలందిస్తున్నారు.

# ర్యాష్...మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి

## నగరంలో ట్రాఫిక్ పోలీసుల విస్తృత తనిఖీలు



**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 5 :** ర్యాష్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు నగరంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం మత్తులో వాహనాలను నడపడం, ర్యాష్ డ్రైవింగ్ అని తెలిపారు. అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందన్నారు. జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతూ పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. లైసెన్సు, నంబర్ ప్లేట్ పై నంబర్ సక్రమంగా లేని వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఎస్సీ వర్గీకరణ ఏర్పాటుపై సంబరాలు

**ఏర్రుపాలెం,నవభూమి, ఫిబ్రవరి 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై చట్టంచేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుల ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.ముందుగా వారు రైల్వే స్టేషన్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసి ఏబి సిడిలుగా ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేసి ఏబిసిడిలుగా ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టు కుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో శీలం ప్రతాపరెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీను,బాబురావు,రాజీవ్ గాంధీ,మూల్పూరి శ్రీనివాసరావు,కడియం శ్రీనివాసరావు,మల్లెల లక్ష్మణరావు, పసుపులేటి వెంకటనారాయణ,షేక్ ఇస్మాయిల్,కంచర్ల వెంకట నరసయ్య, పంబి సాంబశివరావు,దేవరకొండ ఏసు, పాండురంగారావు,పురుషోత్తమ రాజు, వెంకటనారాయణ,నాగేశ్వరరావు, దేవరకొండ రవి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం బోనస్, రైతు భరోసా, రుణమాఫీ

# డబ్బు రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలి

■ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 5:** ధాన్యం బోనస్, రుణమాఫీ, రైతు భరోసా డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతు రుణమాఫీ 60%, ధాన్యం బోనస్ 70%, రైతు భరోసా 96% పెండింగ్లో ఉందని అన్నారు . రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అందించే రైతు బంధు పేరు మార్చి భరోసా చేసిన మూడు వ్యవసాయ సీజన్లో రైతులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటే ఒక సీజన్లో మాత్రమే రైతు భరోసా విడుదల చేసింది అన్నారు, రెండు సీజన్ ల పెండింగ్ ఉంటే పెంచిన మొత్తం తో వేయాల్సి ఉండగా కేవలం సగం మాత్రమే మండలం లో అతి చిన్న రెవెన్యూ గ్రామం లో రైతులకు భరోసా విడుదల చేసి మిగితా గ్రామాలను పెండింగ్లో ఉంచారు అన్నారు. డిసెంబర్ 10 నుంచి ధాన్యం విక్రయం చేసిన రైతులకు బోనస్ అందలేదు, జిల్లా లో 60 శాతం రైతులు కు రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి మాట నమ్మి రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకు లకు అప్పు చెల్లించి రుణమాఫీ కాక, కొత్త అప్పు రాక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు అని అన్నారు రుణమాఫీ, ధాన్యం బోనస్, రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లా 9 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కాక ఇబ్బందులు పడుతున్నారు అని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు హామీ ఇచ్చారు, మరో వారం రోజులు పాటు ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు మిర్చి రైతులు సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలి అని కోరారు, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతులకు, పేదలకు, కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని కేంద్ర బడ్జెట్ కి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10 హైదరాబాద్ లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు, తాతా భాస్కరరావు,బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్,ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ సహాయ కార్యదర్శులు గోడవర్తి నాగేశ్వరరావు బిక్కసాని గంగాధర్, సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి,మల్లేల సన్మధరావు, బాణాల శ్రీనివాసరావు, బింగ్గి రమేష్,కుసుపూడి మధు ,కోల్లేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలి

■ మోడీ ప్రభుత్వ నిరంకుశ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను ఖండించాలి

■ బడా కార్పొరేటీకరణ విధానాలను అరికట్టాలి

■ వామపక్ష కార్మిక కర్షక సంఘాల నాయకులు డిమాండ్



**ములకలపల్లి ఫిబ్రవరి 5 నవభూమి:** బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్,వ్యవసాయ కార్మిక సంఘం డివిజన కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా వ్యవసాయ మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని లేబర్ కోట్లను ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్లతో ఎస్ కే యం పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పొట్ట కొడుతుందని ఎద్దేవా చేశారు. అనేక సంవత్సరాలుగా పోరాడి తెచ్చుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. బడా కార్పొరేట్ విధానాలకు పనిచేసే ఈ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు పోతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ ప్రజలు కార్మిక చట్టాలు రద్దయ్యే వరకు ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా ఉన్న చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు మాట్లాడుతూ దేశ రైతంగానికి అన్యాయం చేసే విధంగా ఉన్న వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాలు రైతులకు కార్మికులకు మెడలో ఉరితాడుల మారుతాయని అన్నారు. కార్మికుల శ్రమ దోపిడి బడా కార్పొరేట్ లకు ఈ చట్టాలు అనుకూలంగా కార్మిక కర్షక రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 సంవత్సరాము బడ్జెట్లో పేదలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజాసంఘాల జిల్లా నాయకులు కుంజా కృష్ణ, నరాటి రమేష్, ఎండీ యూసుఫ్, కోర్సా రామకృష్ణ, గోగ్గల ఆదినారాయణ, ఎర్ర గొర్ల రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు, గోపగాని లక్ష్మీ నరసయ్య, తేజావత్ జగ్గు, నకిరేకంటి నాగేశ్వరరావు, బుగ్గ వెంకట నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రం పోటీ పరీక్షల్లో గార్ల విద్యార్థికి రాష్ట్ర స్థాయి బహుమతి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 5:** రాష్ట్ర స్థాయి గణిత శాస్త్ర మేధస్సు పోటీ పరీక్షల్లో గార్ల నిర్మలా హైస్కూల్ కు చెందిన 5వ తరగతి విద్యార్థి కె. ఆరూష్ జైన్ కు మూడోవ బహుమతిని కైవసం చేసుకున్నాడు. హైదరాబాద్ వివేక్ నగర్ లోని పి ఎన్ ఎం హైస్కూల్ లో ఆదివారం విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబానిక్ మ్యాథ్స్ ఏ సిల్క్ కరిక్యూలం కంపెనీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి మేధస్సు పోటీ పరీక్షల్లో ఆరూష్ జైన్ పాల్గొన్నాడు. రెండు విభాగాలుగా జరిగిన పరీక్షల్లో తన మేధస్సుకు పదును పెట్టి మూడవ స్థానంలో నిలువగా మెమోంటో, మెరిట్ ధృవ పత్రాన్ని అందించి నిర్వహాకులు సత్కరించారు. గణిత శాస్త్రం పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ఆరూష్ జైన్ కు గార్ల నిర్మలా హైస్కూల్ ప్రిన్సిపాల్ జిన్సీ, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 5:** మామిడి లో సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని మల్యాల శాస్త్ర పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ రైతులకు సూచించారు. గార్ల మండలం సీతంపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ రైతులంతా విధిగా వ్యవసాయ శాఖాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ పంటలను సాగు చేయాలని, తరుముకొస్తున్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలన్నారు. మామిడి సాగు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడలను నివారించేందుకు వాడాల్సి మందులు, వాటి ఉపయోగం గూర్చి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల శాస్త్ర పరిశోధన కేంద్రం కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖాధికారి మరియన్న, ఉద్యానవన శాస్త్ర వేత్త రాంబాబు, గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె. రామారావు, ఉద్యానవన శాఖాధికారి శాంతిప్రియ, ఎండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురంపాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 5 :** మండల పరిధిలోని జమలాపురం ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రమేష్ గద్దల కిరణ్ డెస్క్ బెంచ్ లను ప్రధానోపాధ్యాయు రాలు నాగులంచ జ్యోతి శ్రీ కి బుధవారం అంద జేశారు.రమేష్ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నారు. కిరణ్ ప్రస్తుతం ఇండియన్ బోర్డర్ సెక్యూరిటీలో పనిచేస్తున్నారు.వీరిరువురు దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్నప్పటికీ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని విద్యార్థుల సమస్యలను తెలుసుకొని డెస్క్ బెంచీలను అందించి నందుకు హెచ్ఎం జ్యోతి శ్రీ వారిని అభినందించారు.వీరిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల పూర్వ విద్యార్థు లు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమెకోరారు.ఈకార్య క్రమంలోఉపాధ్యాయులు వేములపల్లి బాలకృష్ణ,వీరమాచినేని వత్సల దేవి, పద్మజ,సోమలక్ష్మి,యాకోబు,తిరుమల, సుమలత,కాకుమాను లక్ష్మి,గ్రామస్తులు ముల్లంగి గాబ్రియేలు,లాజర్,గద్దల రాజశేఖర్,మేషపోగు శ్రీనివాసరావు,గద్దల కిషోర్,దాతల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు సిద్ధం కావాలి

- కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి
- గ్రూపులు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయం
- ప్రతిపక్షాల ప్రచారం క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలి
- డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 5 :** ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం కావాలని ఇందుకు నాయకులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పిలుపు నిచ్చారు. సంవత్సరం కాలంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలకు చేసిన అభివృద్ధి పనుల గురించి, అమలు చేసిన స్కీముల గురించి గడపగడపకు వివరించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు మాయ మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తారన్నారు. వారి మాటల్లోనే అంతరార్థాన్ని గ్రహించేలా ప్రజలతో మమేకం కావాలన్నారు. ఆ మాటలు నమ్మొద్దని ప్రజలకు వాస్తవాలు వివరించాలన్నారు. మాటలతోనే కాలం గడిపిన కెసిఆర్ గత ఎన్నికల్లో ఓడిపోయారన్నారు. జీవితంలో బిఆర్ఎస్ పార్టీ ఇక గెలవదన్నారు. రాష్ట్రంలో ఆ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని మట్టా ఎద్దేవా చేశారు. గ్రామాల వారీగా నాయకుల నుండి అభి ప్రాయాలు తెలుసు కున్నారు. త్వరలో స్థానిక ఎన్నికలు నోటిఫికేషన్ తెలంగాణ రాష్ట్రం లో రానున్న సందర్భంగా ఈ సమావేశానికి ప్రాధాన్యత ఉందన్నారు.ప్రతి పక్ష పార్టీ మాటల్లోని మోస పూర్తి అంశాలను వివరించి చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అధినేత ఇప్పుడు, ఇప్పుడు అబద్ధాలే మాట్లాడుతున్నారన్నారు. వారి మాటలు గారడీని కాంగ్రెస్ శ్రేణులు బహిర్గత పరచాలన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు తో పాటు ఇవ్వని హామీలు కూడా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలే మీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తాయన్నారు. ఎటువంటి గ్రూపులు లేకుండా అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించి గెలిపించాలని సూచించారు. మీ గ్రామ అభివృద్ధి మీ చేతుల్లో ఉందని పలు సూచనలు చేసి, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశం లో దోమ ఆనంద్, చల్లగుళ్ళ నరసింహారావు, తోట సుజలరాణి గణేష్ ,చల్లారి వెంకటేశ్వరరావు, గాదె చెన్నకేశవరావు, ఉదతనేని అప్పారావు, దూదిపాల రాంబాబు, మలిరెడ్డి మురళి రెడ్డి, పింగిలి సామెల్, గోవర్ధన్, సుబ్బారెడ్డి, గోపాల్ రావు, గఫార్, కంటే అప్పారావు, నాగుల్ మీర, బత్తుల భరత్, మల్లూరి దిలీప్, భోగి వీరస్వామి, కుమారి సరోజిని, సత్తుపల్లి మాజీ మునిసిపల్ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



# చేతిరాతతో అందరి మన్ననలు లభిస్తాయి

- చేతిరాత నిపుణులు రమేష్
- విశ్వశాంతి చేతిరాత మెరుగుదలపైఓ అవగాహన






**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 5 :** అక్షరాలు అందంగా రాయడం నేర్చుకుంటే అందరి మన్ననలు పొందవచ్చని తెలుగు రాష్ట్రాలలో పలుచోట్ల శిక్షణ ఇస్తున్న ప్రముఖ చేతిరాత నిపుణులు విస్సంపల్లి రమేష్ అన్నారు. బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో చేతిరాత మెరుగుపరచుకొనుటకు అవగాహన క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అక్షరాలు కుదిరించి రాయడం సాధన చేయడం ద్వారా చేతిరాత మెరుగుపరచుకోవచ్చని సూచించారు. అదేవిధంగా చిన్న, చిన్న గీతలు ప్రాక్టీస్ చేయడం ద్వారా ఆంగ్ల అక్షరాలు సులువుగా రాయవచ్చన్నారు. చేతిరాత మెరుగుపడితే తలరాత కూడా మెరుగుపడుతుందన్నారు. ముఖ్యమైన కొన్ని అక్షరాలు కుదిరించి రాయటం సాధన చేస్తే మిగిలిన అక్షరాలను సులువుగా రాయవచ్చు అని ప్రాక్టికల్ గా వివరించారు. రాసేటప్పుడు పెన్, పేపర్ పట్టుకునే విధానం వివరించారు. అందంగా రాయడం వలన మార్కులు పెరగడం మాత్రమే కాక ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు . జ్ఞాపకశక్తి , ఏకాగ్రత పెరుగుతుందన్నారు. మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కొన్ని ముఖ్యమైన అక్షరాలు ప్రాక్టీస్ చేస్తే మిగిలిన అక్షరాలు రాయటం ఎలా తేలిక అవుతుందో రాసి చూపించారు. తగిన పెన్ను, పేపర్ ఎంపిక చేసుకొని నిదానంగా రాయటం ప్రాక్టీస్ చేస్తే కొద్దిరోజుల తర్వాత అద్భుతంగా రాయటం అలవాటు అవుతుందన్నారు. అనంతరం రెండు రోజుల క్రితం ఖమ్మం లో జరిగిన జాతీయస్థాయి కుంగ్ఫు కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ప్రశంసా పత్రం పొందిన బోర్ర మన్వితను అభినందించారు. అతనికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ పిచ్చయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మన్విత్ విశ్వశాంతి లో ఆరో తరగతి చదువుతున్నాడు. కార్యక్రమంలో విశ్వశాంతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ జన్మదిన వేడుకలు

### తాళ్లగూడెం మార్తా హెూమ్‌లో వృద్ధులకు అన్నదానం

### భారీ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన నల్లమోతు లక్ష్మయ్య



**కామేపల్లి,నవభూమి, ఫిబ్రవరి 5 :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి వేడుకలను లక్ష్మయ్య లాంఛనంగా ప్రారంభించారు.మార్తా హెూమ్ లో వృద్ధులు, వితంతువులు, అనాధలకు అన్నదానం నిర్వహించారు. పండ్లు, స్వీట్లు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ తుమ్మల యుగంధర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా జీవించాలని, ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎనలేని విధంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. యుగంధర్ ప్రజల మనిషి అని అన్నారు. పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించిన తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకల్లో మాజీ సర్పంచ్ లాకావత్ సునీత మంగీలాల్, యువజన కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, సంధ్య, బొంగాని సత్యనారాయణ, మురళి, పుచ్చకాయల గోపాలరావు, పోట్ల రామయ్య, తుపాకుల రమేష్, నల్లమోతు బసవయ్య, మార్తా హెూం నిర్వాహకులు గుంటి శామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలలో చోరీ కేసును చేధించిన వన్ టౌన్ పోలీసులు

### ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 5:** ఇరవై నాలుగు గంటలలో చోరి కేసును చేధించి నిందుతుడిని అరెస్ట్ చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. కారెపల్లి మండలం గంగారంతాండకు చెందిన రైతు భుక్య మంగిలాల్ పత్తిని విక్రయించేందుకు ఫిబ్రవరి 3 న ఖమ్మం పత్తి మార్కెట్ కు పంటను తీసుకొనివచ్చి విక్రయించాడు. వచ్చిన 74 వేల రూపాయలను తన సంచిలో పెట్టుకొని ఇంటికి వెళ్లేందుకు రాత్రి సుమారుగా 8:00 గంటల సమయంలో ఖమ్మం పాత బస్ స్టాండ్ కు వచ్చి ఇల్లందు వెళ్లె బస్సు కోసం వేచి వుండగా గుర్తు తెలియని వ్యక్తులు నగదు దొంగిలించినట్లు బాధితుడు ఫిబ్రవరి 4 మంగళవారం రోజున ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు. కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టి 24 గంటలలో చేధించి వైఎస్ఆర్ కాలనీ కి చెందిన అగు అబ్దుల్లా అనే నిందుతుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చోరి నిందుతుడిని పట్టుకోవడం కీలకంగా వ్యవహరించిన పి.హరికృష్ణ, బోర్రయ్య కానిస్టేబుళ్లను టౌన్ ఏసీపీ రమణమూర్తి అభినందించారు.



## దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





**పాల్వంచ ఫిబ్రవరి 5 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 11న కొత్తగూడెం పట్టణం కేంద్రంలోని బీసీ భవనంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సినిమా వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని చిత్ర దర్శకులు ఎం సేనాపతి తెలిపారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం మహనీయుల ర్యాలీ, 26 మంది సహ నిర్మాతలకు సన్మాన కార్యక్రమం ఉంటుంది కనుక జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిత్ర దర్శకులు ఎం సేనాపతి కోరారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమరయ్య తెలంగాణ సమాజం కోసం తన ప్రాణాన్ని అర్పించాడని అన్నారు. తెలంగాణ సమాజం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారు అలాంటి వారిని సమాజం ఎప్పుడు గుర్తుంచుకోవాలని అందులో భాగంగానే దొడ్డి కొమరయ్య పైన సబ్బండ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సినిమా తీస్తున్నామని అన్నారు. మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ జి సక్రు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమాని వెయ్యి మంది సహ నిర్మాతలతో నిర్మిస్తున్నామని, ప్రపంచ సినీ చరిత్రలో ఇదొక సంచలన సినిమాగా నిలవబోతుందని అన్నారు

## రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను రద్దు చేయాలి

### ■ వామపక్ష పార్టీల రైతు సంఘాల నాయకుల డిమాండ్







**పాల్వంచ ఫిబ్రవరి 5 నవభూమి ప్రతినిధి:** రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, సిపిఐ, సిపి(ఐ)ఎం, సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ పార్టీల అనుబంధ రైతు,కార్మిక సంఘాల నాయకత్వంలో నిరసన కార్యక్రమం, సమావేశం, స్థానిక సి ఆర్ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అడుసుమిల్లి సాయిబాబు, కె సత్య, వేల్పుల రమేష్ అధ్యక్షత వహించారు. రైతు, కార్మిక సంఘాల నాయకులు బండి నాగేశ్వరరావు, కె బ్రహ్మాచారి, కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా పెత్తందారులకు, పారిశ్రామిక వేత్తలకు దేశ సంపదను దోచి పెట్టేందుకు రైతులు, కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తెచ్చిందన్నారు. ఈ చట్టాలు అమలయితే భారత దేశంలో చిన్న ,సన్న కారు, పేద రైతుల జీవితాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడతాయని, రైతులను వ్యవసాయానికి దూరం చేసి, ఉపాధి లేకుండా చేసే దుర్మార్గమైన చట్టాలన్నారు. కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలు అమలయితే సంఘటిత, అసంఘటిత కార్మికులు పని దినాలు, ఉద్యోగ పని భద్రత, జీతాల పెంపు తదితర హక్కులను పూర్తిగా కోల్పోయి, వీధిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇంతటి దుర్మార్గమైన చట్టాలను తెచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ పాలకులకు ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధలై వాల్ తో చర్చలు జరిపి, అతని ప్రాణాలు కాపాడాలని, కార్మిక, రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిఐటియు, టి యు సి ఐ సంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, తులసి రామ్, వీసంశెట్టి పద్మజ, విశ్వేశ్వర రావు, గోనేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవులపల్లి శివరామయ్య శర్మకు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

**కూసుమంచి, నవభూమి, ఫిబ్రవరి 5:** కూసుమంచి మండలం కేంద్రంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ రమణ తండ్రి దేవులపల్లి శివరామయ్యశర్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యలు శివరామయ్యశర్మ ఫోటోకు పూలు వేసి, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులు అర్పించారు. రమణ కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## రాయపర్తిలో గంజాయి కలకలం: ఎట్టకేలకు పోలీసుల పట్టివేత

**రాయపర్తి ఫిబ్రవరి 5 (నవభూమి):** వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గంజాయి కలకలం రేపింది. .రాయపర్తి బస్టాండు సమీపంలో అనుమాన స్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని రాయపర్తి మండల పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి వద్ద నుండి 2.5 కేజీల గంజాయిని స్వాధీనపరచుకొని నిందితుడిని విచారిస్తున్న రాయపర్తి ఎస్ హెచ్ ఓ కొంగ శ్రవణ్ కుమార్ తోపాటు కానిస్టేబుళ్లు సంపత్ కుమార్ మరియు ఇతరులు నిందితుడిని పట్టుకోవడంలో సహకరించారు. పోలీసులు చేసిన ధైర్యసాహసాలకు గ్రామస్తులు మండల ప్రజలు పోలీసులను అభినందించారు.



## కేటీపీయస్ ఏడో దశ చీఫ్ ఇంజనీర్‌ను కలిసిన (హెచ్-142) యూనియన్ నాయకులు





**పాల్వంచ ఫిబ్రవరి 5 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు ఆధ్వర్యంలో బుధవారం కేటీపీఎస్ ఏడోదశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ కె శ్రీనివాస్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేని అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఇటీవలే అయన కేటీపీఎస్ ఏడోదశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా కలిసి కార్మికుల సమస్యల పైన ఎప్పటికప్పుడు తమ యూనియన్ యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరుగుతుందని, యాజమాన్యం కూడా సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నం చేసేలా చొరవ తీసుకోవాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు చీఫ్ ఇంజనీర్ ను కోరారు. అనంతరం చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిలో కార్మికులు పాత్ర ముఖ్యమైనదని, రాబోయే రోజుల్లో అందరూ కష్టించి పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొచ్చినట్లయితే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ శ్రీనివాసాచారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, తోలేం కోటేశ్వరరావు, ఉపేందర్, బాబురావు, రాములు, బిక్షపతి, వాజిద్ తదితరులు పాల్గొన్నారు. (హెచ్-142) యూనియన్ డైరీ సిఈ కు అందజేత (హెచ్ -142 )యూనియన్ ఆధ్వర్యంలో కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావును బుధవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు ఆధ్వర్యంలో కలిసి ఇటీవల ఆవిష్కరించిన "విద్యుత్ కార్మిక డైరీ 2025 "ను అందజేసి రాబోయే రోజులలో విద్యుత్ ఉత్పత్తి చేయుటలో కార్మికులు ముఖ్య భూమిక పోషిస్తారని ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ కు రామారావు తెలిపారు.

# మాదిగలలో దార్శనిక నాయకుడు డాక్టర్ పిడమర్తి

- మూడు దశాబ్దాల మాదిగల ఆకాంక్షకు ముగింపు పలికిన రేవంత్ సర్కార్
- ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ
- జేఏసి నేత రవి
- యస్సీ వర్గీకరణ నివేదికకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదములు
- విజయోత్సవ సందర్భంలో నవభూమి ప్రత్యేక కథనం





**మోదుగు ఆదమ్/నవ భూమి/జూలూరుపాడు-** దశాబ్ద కాలం క్రితం కాంగ్రెస్ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తో యస్సీ వర్గీకరణ సమస్య కు దారి చూపిందని ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల,మూడు దశాబ్దాల మాదిగల ఆకాంక్షకు అనుగుణంగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ అత్యున్నత స్థాయిలో నిలిచిందని తెలంగాణ ఉద్యమకారులు,తొలి యస్సీ కార్పొరేషన్ చైర్మన్,మాదిగ జే ఏ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి వెల్లడించారు. అసెంబ్లీ లో వర్గీకరణ నివేదిక ఆమోదం పొందిన సందర్భంగా నవభూమి ప్రతినిధి తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన ఆలోచనలు ఉన్న వారు ఎప్పటికీ ఒంటరి కాదని అన్నారు.కొద్ది మంది తోనైనా సామాజిక న్యాయం కోసం పోరాడి విజయం సాధించడంతో జాతి ప్రయోజనాలు కాపాడటం ప్రజా జీవితంలో మరచి పోలేని అనుభూతి కలుగుతుందని అన్నారు. మాదిగల తో పాటు 59 కులాలకు సామాజిక, రాజకీయ,విద్యా,సంక్షేమ రంగాలలో వారి వారి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో సమస్య పరిష్కరించినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.రెండు రాష్ట్రాలు గా విడిపోయిన అనంతరం కులాల నిష్పత్తిలో స్పష్టమైన తేడాలు వున్నాయి.ఆంధ్రా లో మాలలు,తెలంగాణ లో మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నారు.చంద్ర బాబు నాయుడు చేసిన వర్గీకరణ ప్రకారం మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిసి పోరాటం చేస్తున్న సంస్థలు నిష్పత్తి డిమాండ్ ఎత్తక పోవటంతో వారితో విభేదించి తానే 2014 లో తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నినాదంతో దార్శనిక దృష్టి తో మాదిగ జే ఏ సి సంస్థను స్థాపించినట్లు వెల్లడించారు. దశాబ్ద కాలం పాటు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించినట్టు ఆనందం వ్యక్తం చేశారు.వర్గీకరణ అధికారం రాష్ట్రాలకు లేదు పార్లమెంట్ కు మాత్రమే వుందని కోర్టు తీర్పు తో పిడమర్తి తన కార్య క్షేత్రాన్ని ఢిల్లీకి మార్చుకొని అనేక వ్యయ ప్రయాసలకోర్చి ప్రతి పార్లమెంట్ సేషన్ లో జంతర్ మంతర్ సాక్షిగా తన అనుచరుల తో వర్గీకరణ గొంతును వినిపించారు.ఉద్యమ పార్టీలో యస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా వున్నప్పుడు లాబియింగ్ చేసి అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపటంలో కృతకృత్యులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరసన కార్య క్రమాలు నిర్వహించారు.ప్రతి జిల్లాలో విద్యావంతులైన యువత



ప్రోత్సహించి ప్రభుత్వానికి మాదిగల ఆకాంక్షను నివేదించారు.మారిన రాజకీయ పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో వర్గీకరణ అంశాన్ని చేర్చడం తో తరచుగా ముఖ్య మంత్రి,మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సజీవంగా ఉంచినట్లు తెలిపారు.వెతక బోయిన తీగ కాలికి తగినట్లు సుప్రీం కోర్టు లో పంజాబ్ గవర్నమెంట్ వర్సెస్ దేవీందర్ సింగ్ ఇతరుల పిటిషన్ తీర్పులో ఆగస్ట్ 1వతేదిన సుప్రీం కోర్టు సంచలనాత్మకమైన సూచనలు చేసింది. యస్సీ,ఎస్టీ లలో సామాజిక, విద్యా,ఆర్థిక వెనుక బాటు కారణంగా రిజర్వేషన్ ఫలాలను పొందలేని, కులం,తెగలకు ఉప వర్గీకరణ చేసుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు వుందని సూచించడంతో తత్ క్షణమే స్పందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే వర్గీకరణ అమలు చేసే రాష్ట్రం తెలంగాణే అని ప్రకటించారని అన్నారు. అందుకు అనుగుణంగా మంత్రి వర్గ ఉప సంఘం దాని నివేదిక ఆధారంగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఏక సభ్య జుడిషియల్ కమిషన్ నియమించి 90 రోజుల లోపు రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి యస్సీ ల నుంచి విజ్ఞాపనలు స్వీకరించి ఫిబ్రవరి 2వ తేదీన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.ఆరు నెలల వ్యవధిలోనే మూడు దశాబ్దాల దళితుల సమస్యకు పరిష్కారం చూపి మాదిగల తో పాటు ఇప్పటి వరకు రిజర్వేషన్ ఫలాలు పొందని జాతుల లో వెలుగు పూలు పూయించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలచి వుంటారని అన్నారు. వర్గీకరణ సంకేతాలు వుండటం తో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జరుగునున్న విద్యార్థి యువజన గర్జన కార్యక్రమాన్ని సైతం వాయిదా వేసినట్లు



వెల్లడించారు.మాదిగ జే ఏ సి 12 శాతం విజ్ఞప్తిని పరిశీలించి మాదిగల కు 9 శాతం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఋణపడి వుంటారని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాపై విశ్వాసముంచి మాదిగలకు 12శాతం రిజర్వేషన్ సాధించాలని దశాబ్ద కాలం పాటు ప్రతి పిలుపులో అడుగులో అడుగు వేసి పోరాట బాటలో నాకు వెన్ను దన్ను గా వుండి ముందుకు నడిపిన జే ఏ సి రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు అనేక సందర్భాలలో ఉద్యమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాదిగ జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు తో పాటు పలువురు నాయకులు రవి అభినందించారు

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పిలుపు
- వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణకు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం
- మహిళ ప్రాంగణం సందర్శించి, శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి వారితో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 05:** నైపుణ్యతతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. బుధవారం నగరంలోని టేకులపల్లిలోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలు కలెక్టర్ కు పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతించారు. మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేతతో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగి కావాల్సిన మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. మహిళలకు స్వయం ఉపాధి సహకారానికి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బంది పనితీరుకు కితాబు ఇచ్చారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో వృత్తి శిక్షణ పొందుతున్న మహిళలు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ నిచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ ఇస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రతీ మహిళకు శిక్షణ అందించి జీవనోపాధి పొందే విధంగా మహిళా ప్రాంగణం ద్వారా పూర్తి భరోసా లభిస్తుందని తెలిపారు. ఆడపిల్లలు అర్థికంగా గొప్ప స్థాయికి ఎదగడం కోసం కేవలం ఉపాధి కల్పనలోనే కాకుండా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కూడా శిక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కేవలం శిక్షణ వరకే పరిమితం కాకుండా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణ తర్వాత సబ్సిడీ రుణాలు కూడా ఇప్పించేందుకు మహిణా ప్రాంగణం సహకరిస్తుందని అన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యు, ఏ.ఎన్.ఎం కోర్సుల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన మహిళా ప్రాంగణం నర్సింగ్ విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మెమెంటోలను బహుకరించారు. విద్యార్థినులకు స్టడీ, ఉపాధి అవకాశాల మెటీరియన్ ను అందించారు. వరుసగా రెండోసారి కూడా రాష్ట్ర














స్థాయి ర్యాంకులను మహిళా ప్రాంగణం కైవసం చేసుకున్నందేకు కృషి చేసిన మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ను శాలువాతో కలెక్టర్ సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులు, శిక్షణ పొందుతున్న మహిళాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది సరస్వతి, స్పందన, హిమ బిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, పల్లవి, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

# సీపీఐ, సిపిఎం, సీపీఐ ఏంఎల్ ఆధ్వర్యంలో రైతు, కార్మిక సంఘాల నిరసన

**అశ్వారావుపేట రూరల్ జనవరి 5 నవభూమి:** బీజేపీ ప్రభుత్వం రైతులు,కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాల రద్దు చేయటం కోసం సీపీఐ,వామపక్షాలు (సిపిఎం,సీపీఐ ఏం ఎల్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం అశ్వారావుపేట లోని రింగురోడ్డు సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ,వామపక్షాల కార్యకర్తలు, నాయకులు మరియు కార్మిక, రైతు సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చటాన్ని ఖండించాలి, పార్లమెంటులో ఎంఎస్పి చట్టాన్ని అమలు చేయాలి అంటూ ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. వామపక్ష నేతలు ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ మతతత్వ బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో ప్రజల హక్కులను కాలరాసే విధంగా పాలన చేస్తుందని,పాలనను అంతమొందించే విధంగా వామపక్షాలు ఏకమై రాజ్యాధికారాన్ని సాధించే విధంగా పనిచేయాలి అని ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు.బీజేపీ ప్రభుత్వం కమ్యూనిస్టు లు పోరాడి తెచ్చిన 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ ఆ చట్టాలను 4 కోడ్ లు గా విభజించి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా చట్టాలను చేసి కార్మికులకు,రైతులకు అన్యాయం చేస్తున్నారు అన్నారు. ఈ నియంతృత్వ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలతో ఈ నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు.సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, సిపిఎం రాష్ట్ర



సమితి సభ్యులు కె.పుల్లయ్య, సిపిఐ ఎం ఎల్ నాయకులు గోకనపల్లి ప్రభాకర్, సిపిఎం నాయకుల బి.చిరంజీవి నాయుడు,సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వగ్గెల అర్జున్ రావు, ఏఐటీయూసీ నాయకులు పటాన్ జలాల్,దోమల అనిల్, షేక్ అబ్బాస్, ముత్తు, పి.చెన్నారావు, రహమతుల్లా, లాలు,మహిళా సంఘం నాయకులు చీపుర్ల సత్యవతి, ఎస్ కె రిజ్వనా,కణితి శ్రావణి, పాలవలస రోహిణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్యకుమారి, ఎస్ కె రసూల్ బి, ఎం. దుర్గ, సిపిఐ నాయకులు జోగిరాజు, జక్కం బలరాం, సజ్జ శ్రీను, ప్రభు కుమార్, మల్లికార్జున్, యువజన సంఘం నాయకులు సయ్యద్ జాకీర్, కలపాల రమేష్, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ నూకవరపు విజయ్ కాంత్ పాల్గొన్నారు.



